

8లో

## చట్టసభల్లో బీసీ బిల్లు పెట్టాలి

మహిళా బిల్లులో బీసీ సబ్ కోటా చేర్చాలి

బీఆర్ఎస్ మద్దతుపై హర్షం ప్రకటించిన డాక్టర్ వకుళాభరణం

8లో


# వరంగల్ వాయిస్
Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 77 శనివారం | 16 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




# ఆయన రూటే.. సపరేటు

## బీజేపీలో ఉంటూనే టికెట్ కోసం పక్కచూపులు

హామీ ఇస్తే పార్టీ మారుతానంటూ ఓపెన్ ఆఫర్

కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు

బీఫామ్ ఎవరిచ్చినా గెలిచి తీరుతానంటూ హామీ



ఎమ్మెల్యే కావడమే ఆయన లక్ష్యం. అందుకు పార్టీ ఏదైనా ఫర్వాలేదు. టికెట్ ఇస్తే చాలు గెలిచి తీరుతానన్న నమ్మకం. వ్యాపారులతో తనది ఫెవికాల్ బంధం అంటూ చెప్పుకుంటారు. యువత, మహిళల ఆదరణ తనవైపే అంటూ ప్రచారం. ఇప్పటికే అధికార పార్టీని నమ్ముకుంటే తనకు న్యాయం జరగలేదని భావించిన సదరు నేత ఇటీవలనే ఆ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అక్కడ కూడా ఇమడలేక పోతున్న ఆ నేత పక్క చూపులు చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. బీజేపీ తూర్పు అభ్యర్థిని నేనే అంటూ ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్న ఆయనకు అదిష్ఠానం టికెట్ ఇవ్వకపోతే పరిస్థితి ఏంటన్న బెంగ మొదలైంది. దీంతో టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీనుంచైనా పోటీ చేసేందుకు సిద్ధమంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అందులో భాగంగానే కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు సాగిస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నా రూటే సపరేటు అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆయనే బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



## వినాయక చవితి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. పర్వదినం సందర్భంగా సోమవారం పత్రికా కార్యాలయానికి సెలవు. పునర్ దర్శనం.. మంగళవారం

## దాతృత్వపు తోట సంపత్ కుమార్ బాట..



వ్యాపారం రంగంలో ట్రేడ్ మార్క్

సేవా కార్యక్రమాల్లో ముందంజ..

దాతృత్వానికి కేరాఫ్ అడ్రస్

పదవులకే వన్నెలద్దుతూ..

ప్రత్యేక కథనం 7వ పేజీలో..



## బీసీలకు సముచిత స్థానం

అధిక శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీదే

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

2లో..

# ఆయన రూటే సపరేటు



**బీజేపీలో ఉంటూనే టికెట్ కోసం పక్కచూపులు**

**హామీ ఇస్తే పార్టీ మారుతానంటూ ఓపెన్ ఆఫర్**

**కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు**

**బీ ఫామ్ ఎవరిచ్చినా గెలిచి తీరుతానంటూ హామీ**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని.. వారికి సేవ చేయలేకపోతే ఎందుకీ రాజకీయం అని చెప్పుకునే ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఈ సారి ఎలాగైనా ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఈ సారి ఎమ్మెల్యేగా అవకాశం రాకుంటే ఇక జీవితంలో తనకు పదవులు దక్కవని భావిస్తున్న ఆయన టికెట్ కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించి బీఆర్ ఎస్ లో చేరినప్పటికీ ఆశించిన ఫలితం లభించలేదు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చిన పార్టీ పెద్దలు చేతులెత్తేశారు. దీంతో బీఆర్ఎస్‌ను నమ్ముకుంటే తనకు న్యాయం జరుగదని భావించిన ప్రదీప్ రావు హుజూరాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో మంతనాలు జరిపారు. తూర్పు టికెట్ తనకే ఇవ్వాలన్న ఒప్పందం మేరకు బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

## అక్కడ టికెట్ రాకుంటే..

అయితే భారతీయ జనతా పార్టీలో ఏ ఒక్కరికి పార్టీ టికెట్ ఇస్తామంటూ ఆశ చూపి పార్టీలో చేర్చుకోరు. బీజేపీ సిద్ధాంతాల మేరకు పార్టీలో చేరి మీ పని మీరు చేసుకుంటూ పోండి..మీ పనితీరు నచ్చితే మేమే పార్టీ టికెట్ ఇస్తామంటూ హామీ ఇస్తారు. అయితే తనకు అత్యంత సన్నిహితుడైన ఈటల రాజేందర్ బీజేపీలో క్రియా శీలకంగా ఉన్నాడన్న నెపంతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

## కాంగ్రెస్ నేతలతో మంతనాలు..

అయితే ఎర్రబెల్లి ప్రదీప్ రావు బీజేపీలో చేరినప్పటినుంచి ఆ పార్టీ పెద్దలు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఆయన పరిస్థితి కుడిదిలో పడిన ఎలుకలా మారింది. ఎమ్మెల్యే టికెట్ ఆశించే బీజేపీలో చేరితే అక్కడ కూడా తనకు టికెట్ రాకుంటే పరిస్థితి ఏంటన్న బెంగ మొదలైంది. దీంతో ఎలాగైనా ఎమ్మెల్యే కావాలంటూ కుతూహలంగా ఉన్న ప్రదీప్ రావు టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమంటూ ఓపెన్ ఆఫర్ పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. గత నెల రోజులుగా కాంగ్రెస్ పెద్దలతో ఆయన రహస్య మంతనాలు సాగిస్తున్నట్లు వైరల్ అవుతోంది. పాత కూరగాయ మార్కెట్ సమీపంలో నివాసముంటున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ ను ఇటీవల ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరామర్శించేందుకు వెళ్లిన సమయంలోనూ ఆయనకు చుక్కెదురైనట్లు ప్రచారం సాగుతోంది. సదరు మాజీ కార్పొరేటర్ ను బీజేపీలోకి రావాలంటూ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరగా మా పార్టీ పెద్దలే త్వరలో ప్రదీప్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారంటూ చెప్పుకొస్తున్నారంటూ ఆయనను నిలదీశారు. దీంతో చేసేది లేక అక్కడినుంచి నిష్క్రమించినట్లు తెలుస్తోంది.

## పరిచయం అక్కరలేని వ్యక్తి..

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు పరిచయం అక్కరలేని వ్యక్తి ఎర్రబెల్లి ప్రదీప్ రావు. వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోదరుడిగా నగర ప్రజలకు ఆయన సుపరిచితులు. గత కొన్ని సంవత్సరాలుగా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన బ్యాంకు అభివృద్ధిలో ప్రముఖ భూమిక నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యాప్తంగా బ్యాంకు శాఖలను విస్తరించడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. అన్న ప్రోద్భలంతోనే తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ అరంగ్రేటం చేసిన ఆయన ఎమ్మెల్యే టికెట్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అన్న పాలకుర్తినుంచి, తమ్ముడు వరంగల్ నుంచి టీడీపీ అభ్యర్థులుగా బరిలో ఉంటారన్న ప్రచారం సాగినా చివరి నిమిషంలో ప్రదీప్ రావుకు టికెట్ దక్కకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఇక ఆ పార్టీలో అన్నదమ్ములిద్దరికీ టికెట్ లభించదన్న నెపంతో ఆ తర్వాత సినీ నటుడు చిరంజీవిపై అభిమానంతో ప్రజా రాజ్యం పార్టీలో చేరారు. చిరంజీవి వరంగల్ లో నిర్వహించిన పర్యటనలో ఆయన వెంటే నడిచారు. ప్రజారాజ్యం పార్టీ వరంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రదీప్ రావు ఓటమి పాలయ్యారు.

## తెలంగాణ నవ నిర్మాణ సమితి ఏర్పాటు..

రాష్ట్రంలో ప్రజా రాజ్యం పార్టీకి తగిన ఆదరణ లభించకపోవడంతో చిరంజీవితో సహా ఆ పార్టీ నేతలంతా సైలెంట్ అయిపోయారు. ఇదే సమయంలో తెలంగాణలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఊపందుకుంది. నిధులు, నీళ్లు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ యావత్తు ఉద్యమ బాట పట్టారు. ఈ నేపథ్యంలో ప్రజల నిరాదరణకు గురైన ప్రజారాజ్యం పార్టీకి రాజీనామా చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు సొంతంగా తెలంగాణ నవ నిర్మాణ సమితి పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పేరుతోనే తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు.

## 12 ఏళ్లు బీఆర్ఎస్‌లోనే..

ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఉద్యమ సమయంలోనే బీఆర్ ఎస్ లో చేరారు. తాను స్థాపించిన తెలంగాణ నవ నిర్మాణ సమితిని కూడా అందులోనే విలీనం చేశారు. అప్పటినుంచి ఎలాగైనా తనకు టికెట్ వస్తుందని ఆశపడిన ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు బంగపాటు తప్పలేదు. 2018 ఎన్నికల సమయంలో కూడా తనకు టికెట్ ఇవ్వాలంటూ ప్రదీప్ రావు ఒత్తిడి తెచ్చినా బీఆర్ ఎస్ అధికారంలోకి రాగానే వరంగల్ మేయర్ గా అవకాశం కల్పిస్తామంటూ హామీ ఇచ్చారు. మేయర్ గా అవకాశం లేకుంటే ఎమ్మెల్సీ పదవినిస్తామంటూ ఆశ చూపి మోసం చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లు అదిస్తాం..ఇదిస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేశారంటూ తాను రాజీనామా చేస్తున్న సమయంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు బహిరంగంగా ఆరోపించారు. ఇన్నేళ్లుగా టీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నా.. నాకు న్యాయం జరగలేదు. వ్యయప్రయాసలకు ఓర్చి టీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శ్రమించాం.. ఎన్నో అవమానాలను భరించాం.. అయినా పార్టీ గుర్తించడం లేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లుగా అవకాశాలిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలాయని, ఏ అవకాశం ఇవ్వకుండా అవమానపరిచిందని తన మనసులోని మాట తెలిపారు. ఎప్పుడు అడిగినా భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తామని చెప్పడం.. తీరా చూస్తే ఇతరులకు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యే టికెట్, తర్వాత ఎమ్మెల్సీ పదవి ఆశించి భంగపడిన ప్రదీప్‌రావు.. అప్పటి నుంచి పార్టీపై అసంతృప్తిగానే ఉన్నారు.

# బీసీలకు సముచిత స్థానం

**అధిక శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీదే**

**మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ అధ్వర్యంలో శనివారం కాశిబుగ్గ సెంటర్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, కుసుమ సతీష్ బాబు, డాక్టర్ వన్నాల వెంకటరమణ, గంటా రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా వివిధ చేతి వృత్తులు, సంప్రదాయ కళలతో జీవనం సాగించే 18 కులాలకు చేయూత నివ్వడానికి నరేంద్రమోదీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.13వేల కోట్లతో పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు చేతి వృత్తి సంఘాల నాయకులతో పాటు, చీటూరి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రచార కార్యదర్శి భైరి శ్యామ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్, వడ్డెమాన కోట తిరుపతి, కొత్తపెల్లి రాజేష్, స్వర్ణ, పొనుగొటి జక్కన్న, వొడ్డెపల్లి వీరన్న, రాయబారపు సంతోష్, సూత్రపు రవి, తాటికొండ రమణ,శివ ప్రసాద్, కోమాకుల నాగరాజు, భైరి మురళీకృష్ణ, కోట సతీష్, అంకాల జనార్ధన్, ఎల్లబోయిన చంద్రమోహన్, సీను, శివ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 1, 2024న బొడ్రాయి ప్రతిష్టాపన

**రంగశాయిపేటలో సన్నాహాలు**

**వేద బ్రాహ్మణులు భార్గవ్ శర్మ, ప్రదీప్ శాస్త్రి**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రంగశాయిపేటలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపనకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాల నాయకులతో వివిధ వర్గాలతో కలిసి కాంక్ష ఫంక్షన్ హాల్ లో కొల్లూరి యోగానంద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేద బ్రాహ్మణులు వెలిదే భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రిలు బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలను వివరించారు. అత్యంత వైభవంగా నిర్వహించుకునే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలన్నారు. ఉత్సవాలకు సంబంధించిన కార్యక్రమ వివరాలను త్వరలోనే తెలుపుతామని చెప్పారు. కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేడల పద్మజనార్ధన్ మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన ద్వారా గ్రామ ప్రజలు ఐకమత్యాన్ని చాటాలన్నారు. గుండు చందనపూర్ణచందర్ మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజలందరూ సంతోషంగా ఒక శతాబ్దం పాటు ఉత్సవాల గురించి చెప్పుకునే విధంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. 1 మార్చి 2024 శుక్రవారం రోజున ప్రతిష్టాపనకు వేద బ్రాహ్మణులు ముహూర్తం ఖరారు చేశారు. 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి 1 వరకు ఐదు రోజులపాటు గ్రామదేవత ప్రతిష్టాపన ఉత్సవాలను అంగరంగ వైభవంగా చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎఫ్ సభ్యులతో పాటు స్థానిక 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, గంద్రాతి కుమార్, శేర్ల అనిల్ కుమార్, చిమ్మని రవీందర్, నాయిని అశోక్, శంకేశి వెంకటేశ్వర్లు, శ్రీనివాసమూర్తి, రాజేందర్, రాజేష్, రామానుజం జగదీశ్వర్, చాపల నాగరాజు, శ్రీరాముల వెంకటేశ్వర్లు, మునుకుంట్ల ఆగయ్య, కత్తెరపల్లి



నవీన్, వేణు, ఆవునూరి రవి, కుమారస్వామి, రావుల ప్రవీణ్, దామెరకొండ కరుణాకర్, సురేష్, పరికిపండ్ల రాజు, కర్ర కుమార్, శ్రీపాద మనోహర్, హరిప్రసాద్, బేల శ్యామ్, రాగి నాగరాజు, మండల సీతారాములు, శ్రీనివాసు, మండల నరసింహారాములు, రాములు, మొగిలి, దున్నాల శ్రీనివాసు, విజయ్ కుమార్, గుండు నవీన్, జక్కం దామోదర్, బక్కీ రవి, వేణు, రంజిత్, ఆరె కార్తీక్, తాళ్లపల్లి అర్జున్, ఇటికాల అశోక్, బజ్జూరి వీరేశం, శ్రీరామోజు మోహనా చారి, అనుమాస కామేశ్వర్, విలాసాగరం భాస్కర్, చిన్న శ్రీనివాస్, గుర్రం రామచందర్, గంగిశెట్టి శ్రీనాథ్, దామరకొండ రాజేంద్ర చారి పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న స్వచ్ఛతా హి సేవ

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వచ్చే నెల అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవ లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరారు. వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన ర్యాలీని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా (ఎస్ హెచ్ఎస్) ప్రచారం ఈ సంవత్సరం సెప్టెంబర్ 15నుంచి అక్టోబర్ 2వరకు ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చెత్త రహిత భారతదేశం కావడానికి ఈ కార్యక్రమం నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుంచి చెత్తను తొలగించడం, చెత్తకుండీలు, పబ్లిక్ టాయిలెట్లు, ధలావోలు, వ్యర్థ రవాణా వాహనాలు, ఎంఆర్ఎఫ్ లు మొదలైన అన్ని పారిశుధ్య ఆస్తుల మరమ్మత్తు, పెయింటింగ్, శుభ్రపరచడం, బ్రాండింగ్ తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** పౌష్టికాహారంతోనే తల్లిపిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, గర్భిణులు సమతుల ఆహారం తీసుకోవాలని అంగన్ వాడీ టీచర్స్ అన్నారు. పోషణ మాసం సందర్భంగా శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు శ్రీలత ,కవిత ,రేణుక ,రాజమణి, అరుణ కూరగాయలు, వివిధ రకాల వస్తువులతో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం సంధ్యా, ఆశాలు, వీవోఏలు, మహిళా సంఘాలు, గర్భిణీ, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసిన సీపీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కారుణ్య నియామాల్లో భాగంగా మరణించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ సభ్యుడికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. వరంగల్ పోలీస్ పరిపాలన విభాగంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కె.తిరుపతి అనారోగ్యంతో మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ శిక్షణా కేంద్రంలో మరణించిన ఉద్యోగి కుమారుడు దేవేందర్ ను నాల్గో తరగతి ఉద్యోగిగా నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం ఏఓ రామకృష్ణ స్వామి, సెక్షన్ పర్యవేక్షణాధికారులు యుగేందర్, చంద్రకళ పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే అరూరి రమేష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 279మంది రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్ పుట్ సబ్సిడీ) చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని ఎకరాకు రూ.10వేల నష్ట పరిహారాన్ని అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగు నీరు అందిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ లలిత యాదవ్, వరంగల్ మండల రైతు బంధు కోఆర్డినేటర్ బుద్దే శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్





షిబారాణి అనీల్, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ..

**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్ పర్తిలో నల్లగట్టు గుట్ట నుంచి సుభాష్ బొమ్మ వరకు, వెంకటేశ్వర స్వామి గుడి నుంచి పాత మార్కెట్ వరకు రూ.1 కోటి 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్లు పూర్తిగా విలీన గ్రామాలతో నిండి ఉన్నాయని తెలిపారు. విలీన గ్రామాల అభివృద్ధికి అత్యధిక నిధులు వెచ్చించి గ్రామాలలో పట్టణ వాతావరణం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

## మంత్రి సత్యవతి రాథోడ్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయానికి సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దర్శించుకున్నారు. భూపాలపల్లి జిల్లాలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన దేవాలయంగా మంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూర్ణ కుంభ స్వాగతం, అర్చనలు, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సేగ్గం సిద్దు వెంకటరాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్, అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో సోలార్ ప్లాంట్ ను, అంబులెన్స్ ను శనివారం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. ఆమె వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

## సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కురవి :** తెలంగాణ రైతాంగ సాయుధ వీరోచిత పోరాట స్ఫూర్తితో నేటి తెలంగాణలో ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటాలు కొనసాగిద్దామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాల సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి అరుణ పతాకాన్ని ఎగురవేశారు. సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య, పెత్తందారీ వర్గాల ఆగడాలను, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన రైతాంగ సాయుధ పోరాటంలో 4000మందికి పైగా అమరులై, వేలాది గ్రామాలను విముక్తం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పంచి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తెలంగాణ ప్రాంతాన్ని భారత్ లో విలీనం గావించడానికి తోడ్పడ్డది ముమ్మాటికీ నాటి సాయుధ పోరాటమేనని, చరిత్రను వక్రీకరించడానికి



మతోన్మాద శక్తులు మతం రంగు పులిమి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతంలో ఏ గ్రామాన్ని కదిలించినా నాటి దొరల దాష్టీకాలను, రజాకార్ల హింసను కథలుగా చెప్తారని, ఆనాటి స్మృతులు మరవకముందే చరిత్రకు మసిపూసి మారేడు కాయలు చేసే బీజేపీ మతోన్మాద శక్తులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బుడమ వెంకన్న, బూర్గుల కృష్ణ, పోలేపాక వెంకన్న, కురాకుల వీరన్న, గట్టయ్య, ఏసు, నక్క ఉమా, అచ్చమ్మ, తురక ఎల్లమ్మ పాల్గొన్నారు.

# అప్పన్న- కమలమ్మల త్యాగాలు మరువలేనివి

## సీపీఐ రాష్ట్ర నాయకుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిజాం నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చెన్నబోయిన అప్పన్న కమలమ్మ దంపతులు దళంలో ఉండగా జన్మించిన తమ కన్న కొడుకుని ఇతరులకు అప్పగించి పేగు బంధం కన్నా ప్రజల కోసం పోరాడటమే మిన్న అని భావించి పోరాటంలో పాల్గొన్న వారి త్యాగం మహోన్నతమైనదని, వారి ఆశయాల సాధనకు ప్రతిన బూనాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పోచమ్మ మైదాన్ లోని అప్పన్న కమలమ్మల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ అణచివేత, కుల వివక్ష, బానిసత్వం, దొరల దోపిడికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి, సామాజిక న్యాయం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో సువర్ణాక్షాలతో లిఖించతగినదన్నారు. నాలుగున్నర వేల మంది తమ ప్రాణాలు అర్పించి రాక్షసపాలనను అంతమొందించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘణత సీపీఐకే దక్కిందన్నారు. పేదరికం, ఆకలి, దౌర్జన్యం, దోపిడీ ఉన్నంత కాలం ఎర్రజెండా పోరాటాలు ఉంటాయన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి ప్రసంగిస్తూ 17న హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తునతరలి రావాలన్నారు. మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ప్రసంగిస్తూ ఆనాటి పోరాట యోధులందించిన స్ఫూర్తితోనే నేటికీ భూ పోరాటాలు సాగుతున్నాయన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్, గుండె బద్రి, నేదునూరి రాజమౌళి, పరికరాల రమేష్, మస్క సుధీర్, సుప్రియ, దేవరాజ్ పాల్గొన్నారు.

## 19వరకు కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఈనెల 19 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు జాబితాను సంబంధిత పోలింగ్ కేంద్రాలు తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో ఓటు హక్కును https://voters.eci.gov.in పరిశీలించుకోవాలని కోరారు. జాబితాలో పేరు లేని వారు సంబంధిత ఫారాలను పూరించి బూత్ స్థాయి అధికారులు, తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 19నాటికి ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్నప్పటికి, అక్టోబర్ 1, 2023 నాటికీ 18 ఏళ్లు నిండిన వారు కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంటుందని, తన పేరుతొ పాటు కుటుంబ సభ్యుల పేర్లను కూడా జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు. కళాశాల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ లను, చునావ్ పాఠశాలను, కళాశాలలో అంబాసిడర్లను నియమించామని తెలిపారు. కళాశాల స్థాయి నుంచి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. అర్హత గల ప్రతీ యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ కాళీప్రసాద్



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాయపురం రవి ఇటీవల ప్రమాదానికి గురై గార్డియన్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ నిమిత్తం లక్ష యాభై వేల రూపాయల ఖర్చు అవుతుందని చెప్పగా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్న కుటుంబ బాధను చూసి డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని చెప్పి ఉచితంగా ఆపరేషన్ చేసి తన మానవత్వాన్ని మరో సారి చాటుకున్నారు. రాయపురం రవికి ఉచితంగా ఆపరేషన్ చేసిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ కు ఈ సహాయాన్ని ఎప్పుడు మర్చిపోమని, కుటుంబ సభ్యులమంతా రుణపడి ఉంటామని రవి భార్య స్వప్న, కూతురు అనూష, మరో కూతురు గిరిజ, కుటుంబ భ్యులు శ్రీనివాస్, శ్రీలత, రమేష్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కడియంను కలిసిన ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ నాయకులు

### ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో చర్చించాలని వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి మాదిగ అధ్యక్షతన మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బీఎన్ రమేష్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ నాయకులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండ టీచర్స్ కాలనీలో కలిసి వినతి పత్రం సమర్పించారన్నారు. ఈనెల 18 నుంచి 22వరకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్రత కల్పించే విధంగా అఖిల పక్షాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఢిల్లీకి పంపాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కోరామన్నారు. ముఖ్యమంత్రి ఏబీసీడీ వర్గీకరణ బిల్లు రెండుసార్లు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపినందుకు ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ తరఫున అభివందనం తెలియజేశామన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల 29 సంవత్సరాల ఆకాంక్ష, చిరకాల కోరికను తీర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, రాజ్యసభ సభ్యులు వర్గీకరణను లేవనెత్తే విధంగా ముందుకు సాగాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కన్వీనర్ జేరిపోతుల విల్సన్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి తాటికాయల చిరంజీవి మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సైదులు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి రామంచ సారంగపాణి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల కుమార్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఈరెంటి శీను మాదిగ, ఘన్ పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ నాగరాజు మాదిగ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రాజు మాదిగ, జనగాం జిల్లా అధికార ప్రతినిధి ఇల్లబెల్లి యాకయ్య మాదిగ, తాటికల ఎల్లయ్య, ఎంఆర్పీ సీనియర్ నాయకులు, అయినవోలు మండల అధ్యక్షుడు బొక్కల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 17న తుక్కుగూడలో విజయభేరి భారీ బహిరంగ సభ జరగనుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ హాజరవుతున్నందున కృతజ్ఞతగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు, మేధావులు,విద్యార్థులు పెద్ద సంఖ్య లో హాజరై సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, 56వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రావుల వెంకట రమేష్ గౌడ్ పార్టీ శ్రేణులక

## మాదిగలను మోసం చేయడమే బీజేపీ నైజం

### బీఆర్ఎస్ నేత రాజనాల శ్రీహరి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాశిబుగ్గ అంబేడ్కర్ సెంటర్ లో నేడు రీలే నిరాహార దీక్ష నాలుగోవ రోజు చేరుకొంది. ఈ కార్యక్రమం ఎంఎస్పీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. శనివారం దీక్షను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు ఇంచార్జి రాజనాల శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ బీజేపీ అధికారం వచ్చిన 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని బీజేపీ మాదిగలను మోసం చేసారని, బీజేపీ పార్లమెంట్ లో బిల్లు పెడితే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభ హైదరాబాద్ లో నిర్వహించ బోతున్నది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రధానమంత్రికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ ఏజెండాగా పెట్టె విధంగా కేంద్ర ప్రభుత్ పై ఒత్తిడి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు కొక్కొండ రమేష్ అడ్వకేట్ సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో కలకొట్ల గిరి మాదిగ, ఎంఎస్పీ తూర్పు నేత, గంగారపు మల్లన్న మాదిగ, ఎంఎస్పీ వరంగల్ మండలం కన్వీనర్ గాలి సుదర్శన్ మాదిగ, వీహెచ్ పీఎస్ వరంగల్ మండలం కన్వీనర్ కన్నూరు శేఖర్ మాదిగ, ఇమ్మానియల్, సామాజిక కవి కవ్వంపెల్లి రవి మాదిగ, కొల్లూరి కిరణ్ మాదిగ, పోలేపాక రాజు మాదిగ, ఆకునూరి రమేష్, పెంబర్తి రమేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని గత ఆరు రోజుల నుంచి వర్ధన్నపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ఉద్యోగులు ముట్టడి చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో వర్ధన్నపేట పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిర్మల రాజేశ్వరి, రేణుక, అనిత సత్యవతి, భారతి, స్వరూప, రాజా రాణి, తదితరులు ఉన్నారు.

## వినాయక వ్రత మహోత్సవాలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ప్రసిద్ధశైవక్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో శైవాగమోక్త ప్రకారముగా బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ గారి ఆచార్యత్వమున ఈ నెల18న సోమవారం బ్రాహ్మీముహూర్తమున ఉ:4 గంటలకు సుప్రభాతసేవ, వేదస్వస్తి, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఉత్సవ అనుజ్ఞ, సహస్రనామార్చన, వినాయకవ్రత మహోత్సవారంభం దీపప్రజ్వళన, కళశ స్థాపన, శమంతకమణి ఉపాఖ్యానం అత్యంత వైభవంగా నిర్వహించబడును. కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ గందె వెంకన్న కోరారు.

# ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి విద్యార్థులు సిద్ధం



**వరంగల్ వాయిస్, కేయూ :** కేయూ విద్యార్థి సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో గత 11 రోజుల నుంచి పీహెచ్ డీ క్యాటగిరి 2లో జరిగిన అవినీతి పైన ప్రశ్నించిన కేయూ విద్యార్థుల పైన అక్రమ కేసులు పెట్టించి పోలీసుల చేత దాడి చేయించిన కేయూ వీసీ, రిజిస్ట్రార్లను ప్రభుత్వం ఎందుకు భర్తరఫ్ చేయడం లేదో చెప్పాలని ప్రజా సంఘాల జేఏసీ నాయకులు డా.జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే 2వ లిస్ట్ పెట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, అరుణ అక్కినపల్లి కుమార్ చింతకింది మల్లేష్, మంత్రి శ్రీనివాస్ ఉన్నారు. దీక్షలో గాయపడ్డ విద్యార్థులు అంబాల కిరణ్ మాచర్ల రాంబాబు (ఏబీవీపీ), ఆరేగంటి నాగరాజు బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంఛార్జి, అంకిల్ల శంకర్ దళిత శక్తి, మట్టెడ కుమార్ ఎన్ఎస్ యూఐ, కేయూ జాక్ నేతలు, తిరుపతి యాదవ్ కేయూ జాక్ చైర్మన్, విజయ్ కన్నా పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేడ రంజిత్ కుమార్ టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మొగిలి వెంకట్ రెడ్డి పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి, రాజు నాయక్ గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండీ పాషా కేయూ ఎన్ ఎస్ యూఐ ఇంఛార్జి, బొట్ల మనోహర్ హనుమకొండ బీఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, మధు కేయూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు, మార్క కిరణ్, తాళ్లపల్లి నరేష్, గుండేటి సుమన్, కాయిత నాగరాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జయభేరీకి తరలిరండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొండా దంపతుల నాయకత్వంలో కొండా దంపతుల ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27వ డివిజన్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ హైదరాబాదులోని తుక్కుగూడ బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని 27వ డివిజన్ లో ప్రతి గడప గడపకు బొట్టు పెట్టి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు గూడ శారద, దేవసాని కీర్తి , ఎండీ నయీమా, ఇనుముల విజయ, బోళ్ల సుజాత, బొట్ల స్వర్ణలత, కొప్పుల ఉమా లత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షుడు ఎర్రం కమల్, కాంగ్రెస్ నాయకులు పొన్నాల సంపత్, ఒంటెల కిరణ్, మేకల సురేష్, మైదం తిరుపతి, చింత రాజు, చింత వినయ్, కోట శ్రీధర్, రాకేష్, చింటూ, సంపత్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మికి భూమి పూజ

**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం కార్యక్రమంలో భాగంగాపరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో గృహలక్ష్మీ లబ్ధిదారులు శీలం సంగీత, పులి రజిత, సురుగుల రమ్య, శీలం విజయలక్ష్మి, దూదిపాల పద్మ, భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వాయ కమిటీ సభ్యులు భీమిడి నాగిరెడ్డి, బీఆర్ఎస్ వీ రాష్ట్ర కార్యదర్శి ముష్కే రాము, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శీలం దేవేందర్, రైతు సమితి గ్రామ కోఆర్డినేటర్ కట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మామిడల శ్రీనివాస్ రెడ్డి, శనిగరం భద్రయ్య, కార్యకర్తలు, గృహలక్ష్మి లబ్ధిదారుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ కోరారు. మండప నిర్వాహకులు ఆన్ లైన్ ఫామ్ లో విగ్రహం పెట్టే స్థలం, విగ్రహం ఎత్తు, ఏరోజు ఏ ప్రదేశంలో నిమజ్జనం చేస్తారనే వివరాలు నమోదు చేయాలని, దేని వలన పోలీసులకు బందోబస్తు, నిమజ్జన ఏర్పాట్లు చేయడానికి వీలు ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్క మండప నిర్వాహకులు ఆన్ లైన్ లో సమాచారం అందించాలని కోరారు.

# కేసీఆర్ పాలనతో ప్రజల జీవితాల్లో వెలుగులు

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** సీఎం కేసీఆర్ పారదర్శక పరిపాలనతో రాష్ట్రంలోనీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు.గీసుగొండ మండలానికి చెందిన 86మంది లబ్ధిదారులకు రూ.86,09,976 విలువ చేసే చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. గత పాలకులకు దోచుకోవడానికే సమయం సరిపోలేదని పరకాల నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మవద్దని, వినవద్దని, మోసపోవద్దని ప్రజలను కోరారు. పక్క రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ పథకాలు కావాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. దేశానికి నాయకత్వం వహించేలా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలలో తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత మాటలు మాట్లాడుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు మహిళలోకం సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమ పథకాల అమలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని, రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ఇందుకోసం మహిళలు రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు మద్దతు తెలపాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకులకు గాయాలు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కారు బైకు ఢీ కొని తల్లి కొడుకులకు తీవ్రగాయాలైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ పరిధిలోని కాలిపోయిన తండా శివారులోని సాయిబాబా గుడివద్ద జాతీయ రహదారి 569పై శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండలం లూనావత్ తండాకు చెందిన లూనావత్ చిన్ని, లూనావత్ రఘు తల్లికొడుకులు పని నిమిత్తం బైకుపై మరిపెడ మండల కేంద్రానికి వచ్చారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మున్సిపల్ పరిధిలోని కాలిపోయినతండా సాయిబాబా గుడివద్ద కారు బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరి తలలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటీ పఠాన్, పైలెట్ ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హుటాహుటిన మానుకోట ఏరియా ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాద వివరాలను బంధువులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు. ఆయన వెంట లూనావత్ తండా సర్పంచ్ వీరమల్లు, నాయకులు ఉన్నారు.

# చిరుధాన్యాలలో మంచి పోషక విలువలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ అంగన్వాడీ సెంటర్ లొ చిరుధాన్యాలు-పోషక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ వచ్చి మాట్లాడుతూ పోషక విలువలు, ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజ లవణాలు కలిగి ఉన్న చిరుధాన్యాలను రోజువారీగా ఆహార పదార్థాలుగా వినియోగించుకోవాలని, చిరుధాన్యాలలో ఉండే పోషక విలువలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మానవునిలో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడం కోసం ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత కూడా వ్యక్తిగత బాధ్యతగా ఉండాలని వారు సూచించారు. అనంతరం హ్యాండ్ వాష్, చిరుధాన్యాలపై ప్రదర్శన చేశారు. అంగన్వాడీ టీచర్లు పి.విజయలక్ష్మి, బి.రజిత, ఎం.సరోజన, అంగన్వాడీ ఆయాలు ఆర్ కట్టమ్మ, పి.నీలమ్మ, ఎం.శారద, ఆశా కార్యకర్త ఎన్.లతా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీనం నాడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లేవు

## సీపీఎం నేత నందిపాటి వెంకన్న



**వరంగల్ వాయిస్, మరిపెడ :** 1948 సెప్టెంబర్ 17న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విజయోత్సవ సభగా కమ్యూనిస్టులు జరుపుకుంటున్న సందర్భంలో ఆ పోరాటానికి సంబంధంలేని బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలు విలీనమా, విద్రోహమా అంటూ గందరగోళం సృష్టిస్తున్నారని సిపిఎం సీనియర్ నేత నందిపాటి వెంకన్న అన్నారు.శనివారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75వార్షికోత్సవం జరిగింది. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కులం మతం ప్రాంతం తేడా లేకుండా సాగిన వీరోచిత పోరాటానికి పుచ్చలపల్లి సుందరయ్య , రావినారాయణరెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి కమ్యూనిస్టు నాయకులు నాయకత్వం వహించారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలంగాణను భారతదేశంలో విలీనం చేయకుండా నైజాం నవాబు రజాకార్ల వ్యవస్థతో నరహంతక పాలన కొనసాగించాలని వారి దుర్మార్గాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి, షోయబుల్లాఖాన్, పోరాటాలు అండగా నిలిచినందుకు నైజాం సర్కార్ తొత్తులుగా ఉన్న విసునూరు రామచంద్రారెడ్డి గుండాల చేతిలో బలయ్యారని తెలిపారు. అలాంటి ఘన చరిత్రను మసిపూసి మారేడు కాయ చేసేందుకు మతతత్వ బీజేపీ పాల్పడుతుందని, దానికి బీఆర్ఎస్ వంత పాడుతున్నారని విమర్శించారు. ఈ పోరాట వారసత్వానికి కమ్యూనిస్టుల ప్రాణత్యాగాలే నిదర్శనాలుగా నిలిచాయన్నారు. అందుకోసం వారిచ్చిన పోరాట స్ఫూర్తితో గ్రామాలలో సంఘటితంగా ఉండి బిజెపి, బి ఆర్ ఎస్ తోడుదొంగల ఆర్థిక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, జినక సైదులు, జినక జామూర్తి, మాధవి, ఉప్పలమ్మ, వెంకన్న, రామ్మూర్తి, వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### సీఐటీయూ ఆధ్వర్యంలో..

మరిపెడ మండలంలోని చిల్లంచర్ల, బాబోజి గూడెం గ్రామలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవ సభలు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సభలకు సీఐటీయూ జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు. కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవడానికి ఆనాటి పోరాటాలని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పసుపులేటి యాదగిరి, దూడపాక ఉపేందర్, వెంకట్రాములు, ఉప్పలయ్య, రాములు శ్రీనివాస్, బాబాజీ గూడెంలో మిడతపల్లి ఎల్లయ్య, కర్ణాకర్, చంద్రు, వీరన్న, వెంకన్న, నవీన్ తదితరులు ఉన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విఘ్నేశ్వరుడిని పూజించే ప్రక్రియలో భాగంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించి ప్రజలు విఘ్నాల బారిన పడకూడదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఉద్బోధించారు. యావత్ భారతదేశం అమితంగా ప్రేమించే వినాయకుడికి కూడా మట్టితో తయారు చేసిన ప్రతిమలే బాగా ఇష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి జరుగనున్న వినాయకచవితి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మట్టితో తయారుచేసిన వినాయకుడి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయకచవితి పండుగను పురస్కరించుకొని 10వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ కొద్దీ సవంత్సరాలుగా యావత్ ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం అన్న అంశం మీద ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన దుర్భర పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చర్చలో మనం జరుపుకోబోయే వినాయకచవితి పర్వదినం ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్త పరిచారు. ప్రకృతిని కాపాడుకుంటూ వైపరిమితిని పెంపొందిచుకోవాల్సిన మనం ప్రకృతితో ఛాలెంజ్ వేసే పద్దతిలో చర్యలకు పూనుకొని మనకు మనం నీర్వీర్యమైపోతున్నామన్నారు. మొక్కలు ఒక్కటి నాటడమే ప్రకృతిని పరిరక్షించడం కాదని, ప్రకృతితో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా ప్రకృతి ధర్మమని ఆయన చెప్పారు. అందులో భాగంగానే వరంగల్ పశ్చిమ లో గడిచిన ఐదు సవంత్సరాలుగా మట్టి వినాయకుల ప్రతిమలను ప్రోత్సహిస్తున్నట్లు చీఫ్ విప్ వెల్లడించారు. వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయకులతో చేసిన ప్రతిమలను వినియోగించడంలో హనుమకొండ జిల్లా యావత్ తెలంగాణ జిల్లాలకు ఓ రోల్ మోడల్ గా వ్యవహరించాలని చీఫ్ విప్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఎర్రబెల్లి ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జరిగిన ఓ కార్యక్రమంలో లబ్దిదారులకు లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా తాము స్థాపించిన ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో సేవ చేస్తున్నట్లు, తన వద్ద డబ్బులు లేనప్పటికీ, పలువురు స్నేహితుల సహకారంతో విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉచితంగా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ కార్యక్రమం నిర్వహిస్తుండగా, శనివారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో పలువురికి ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత శిక్షణ ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, తాజాగా యువతకు డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను దిగ్విజయంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, ప్రత్యేకించి యువకులు పాల్గొన్నారు.

# కొత్త మండలం కేసీఆర్ చలవే



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రజల చెంతకే పాలన చేర్చడం, పరిపాలనా సౌలభ్యం కోసమే సీఎం కేసీఆర్ కొత్తగా జిల్లాలు, డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేస్తున్నారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జయశంకర్ జిల్లా రేగొండ,గోరికొత్త పల్లి, మండలంలోని ప్రత్యేక మండలంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఆమె శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన కార్యాలయంలో నూతన ఎమ్మార్వో గా రవికుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భారీ గజమాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా స్వయం పాలన అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో కొత్త మండలంగా గోరి కొత్తపల్లి మండలం ఏర్పాటు చేశారని వివరించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డీఓ రమాదేవి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్ పర్సన్, జక్కు హర్షిణి రాకేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంపీపీ పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, గ్రామ సర్పంచ్ సూదరబోయిన రజిత, ఎంపీటీసీ హమీద్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మాటిక సంతోష్, బీఆర్ఎస్ యువజన నాయకులు సాంబారి సాయి కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు రగుసాల తిరుపతి రావు, నిమ్మల రాజు, విష్ణు, ఉమేష్ గౌడ్, భిక్షపతి, పున్నం రవి, సాయిని ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ సభను విజయవంతం చేయండి

## మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించే తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ విజయభేరి సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను చూస్తే నాకు కొట్టాలనిపిస్తుంది కానీ మంత్రి పదవి అడ్డుస్తుందని డొంక తిరుగుడు మాటలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోటగిరి సుదర్శన్, పత్తేపురం సర్పంచ్ గూడెల్లి సోమలక్ష్మి వెంకన్న, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు దేవేందర్ రాజు, వార్డు సభ్యుడు పబ్బాల రాము, ఓబీసీ జిల్లా కార్యదర్శి నల్లమాస సమ్మయ్య గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాంపల్లి రవి, వెలికట్ట గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎద్దు కొమురెల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, యూత్ అధ్యక్షుడు వీరమనేని రమేష్, కానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండీ మై పాషా, నాయకులు మాచర్ల సత్తయ్య, రామచంద్రు, సతీష్, జూకంటి వెంకన్న, రాజకుమార్, ఎస్.కె రాజబెల్లి, పవన్, అశోక్ మహేష్, సురేందర్, అఖిల్, పాండియా నాయక్, రంగయ్య, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం శాయంపేట అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. శనివారం తహరాపూర్ గ్రామంలో హెచ్ ఎం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులో భాగంగా తరిగిపోతున్న నేల గుర్తించిన కొమ్ముల అరుణ్ క్షేత్రంలో ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరిగిపోతున్నటువంటి నేలలు పునరుద్ధించుకోవాలనే ఉద్దేశంతో మొక్కలను నాటించామన్నారు. వాతావరణ కాలుష్యం ఏర్పడి పర్యావరణం వినాశనానికి గురవవుతోంది. ఉష్ణోగ్రత నేరుగా నేలపై పడడం వల్ల నేలల్లో సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. దీనికి తరిగిపోతున్నటువంటి నేలల్లో మొక్కలు నాటించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీయూ మేనేజర్ ప్రియాంకరెడ్డి, క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి, ఎస్.కె గౌస్, టెక్నికల్ కోఆర్డినేటర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ ప్రజలందరి బాధ్యత




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి నిర్వహించబడుతున్న హనుమకొండ హంటర్ రోడ్డులో గల రీజినల్ సైన్స్ సెంటర్ లో శనివారం "ప్రపంచ ఓజోన్ దినోత్సవ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్టు అసోసియేట్ అనిల్ నటేషన్ మాట్లాడుతూ భూమిపైన వ్యాపించి ఉన్న వాతావరణం ఇది సుమారు 1000 కిలోమీటర్ల వరకు వ్యాపించి ప్రోటో ఆవరణంతో ఆవరణం అనే ఐదు పురాణాలుగా వర్గీకరించబడి ఉన్నారో ఆవరణంలో గల సహజమైన తయారైన ఓజోన్ పొరగా కలిగి ఉంటుందని తెలిపారు. ఇది లేత నీలిరంగులో ఉండి సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతి నీల లోహిత కిరణాలను భూమి పైన పడకుండా జీవురాశులను కాపాడుతూ ఓజోన్ పొర ఒక రక్షణ కవచంగా సమస్త జీవరాశికి తోడ్పడుతుంది. 19శతాబ్దంలో మొదలైన పారిశ్రామిక విప్లవం ప్రకృతిని దెబ్బతీసిన తర్వాత మనము ఉపయోగించే పరిశ్రమలు తద్వారా వెలువడే విషవాయువులు వాతావరణాన్ని కాలుష్యానికి దారితీస్తున్నాయని అన్నారు. మానవాళి తన సుఖవంతమైన జీవితానికి తయారు చేసుకున్న ఏసీలు, రిఫ్రిజిరేటర్స్, అట్టి వస్తువుల వాడకం పెరగడం కారణంగా అనేక విషయ వాయువులు క్లోరో క్లోరో కార్బన్లు వెలువడి ఓజోన్ పొరను దెబ్బతీసేందుకు దారితీస్తున్నదని తెలిపారు. ఇలాంటి ఓజోలు కూడా మానవాళికి ఒక రక్షణ కవచంగా ఒక గొడుగు లాగా మనుషులను కాపాడుతూ సూర్యుడి నుంచి వచ్చే కిరణాలను ప్రజలకు హాని కలగకుండా కాపాడుతూ వస్తున్నదని తెలిపారు. కాబట్టి ఇంతటి ముఖ్యమైనటువంటి ఓజోను పొరను పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుతూ పర్యావరణాన్ని కలుషితం చేసే ప్రక్రియను విడనాడాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ఓజోను పోరా పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ సైన్ సెంటర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి ,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్, వెంకటేశ్వరరావు, సాయిని అశోక్ కుమార్, రాజయ్య, అభినవ్, దీపిక, సబిత, రాము, నాగమణి పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని మునిగలవీడు గ్రామంలో సర్పంచ్ నల్లాని నవీన్ రావు ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ సిరి కంటి దవాఖాన నేతృత్వంలో డా దేవేందర్ నాయక్ పర్యవేక్షణలో ఉచిత కంటి శుక్లా శస్త్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 100మంది గ్రామస్తులు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వపు 'తోట' సంపత్ కుమార్ బాట



- గడ్డం కేశవమూర్తి

వ్యాపార రంగంలో ట్రేడ్ మార్క్
సేవా కార్యక్రమాల్లో ముందంజ..
దాతృత్వానికి కేరాఫ్ అడ్రస్
పదవులకే వన్నెలద్దుతూ..

**కోటి విద్యలు కూటి కోసమే. పొద్దున లేచింది మొదలు రాత్రి నిద్రకు ఉపక్రమించే వరకు అందరి ఆతృత జానెడు పొట్ట నింపుకోవడానికే. దేవుడు అందరికి అన్నీ ఇవ్వడు. ఎవరికేం ఇచ్చినా.. దాంట్లో తోచిన కాడికి ఇతరులకు అందిస్తే వచ్చే సంతృప్తిని వెలకట్టలేం. భగవంతుడిచ్చిన వరంగా.. తండ్రి వారసత్వంగా వచ్చిన బియ్యం వ్యాపారాన్ని వరంగల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్ కుమార్ కొనసాగిస్తున్నారు. పెద్దలు చేసే పనిని తీక్షణంగా గమనించాడంటే నేర్చుకునే వరకు వదలని పట్టుదల ఆయనది. ఎంతటి క్లిష్టపరిస్థితి ఎదురైనా చక్కబెట్టే నైపుణ్యం ఆయనది. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని వ్యాపార రంగంలో అడుగుపెట్టి అప్రతిహతంగా యాత్ర కొనసాగిస్తున్న కష్టజీవి. ఎన్నోరకాల మొక్కలు, చెట్లకు తోట (గార్డెన్) నిలయంగా మారినట్టే.. ఎందరో అవసరార్థులు, ఆర్తులకు తోట సంపత్ కుమార్ కేరాఫ్ గా నిలుస్తున్నారు.**

## వ్యాపార రంగంలోకి..

తోట సంపత్ కుమార్ రెండు పదుల వయస్సులోనే వ్యాపార రంగంలో అడుగుపెట్టారు. ఓ వైపు తండ్రి బాటలు పరిచిన రైస్ మిల్ వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తూనే, మరో వైపు ఫైనాన్స్, ప్రియా పచ్చళ్లు, ఆంప్రో బిస్కట్స్, జ్యోతి మ్యాచెస్ , కేరళ సోప్స్, నిప్పో బ్యాటరీల డీలర్ షిప్ తీసుకొని సైడ్ బిజినెస్ నడిపించారు. వీటన్నింటిలో ఆయన నడిపిన 'హానెస్ట్' ఫైనాన్స్ ప్రజల్లో ఎంతో నమ్మకాన్ని చూరగొంది. పుష్కరకాలం పైగా ఫైనాన్స్ నడిపించి పెరుగుతున్న పని ఒత్తిడి, చక్కబెట్టాల్సిన వ్యవహారాల నేపథ్యంలో దాని నుంచి వైదొలగారు.

## రికార్డు విజయం..

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో 1980 దశకంలోనే ఈసీ మెంబర్‌గా సంపత్ కుమార్ అత్యధిక మెజారీటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. నిజానికి అంత మెజార్టీ అనేది రికార్డు అనడం కంటే ఆయనపై ఉన్న అభిమానాన్ని ఓట్ల రూపంలో చూపించారంటేనే బాగుంటుందేమో. ఎందుకంటే చాంబర్ చరిత్రలోనే అంత పెద్ద మెజారిటీ ఏ సభ్యుడికి రాలేందటే ఆయన నెరిపే ప్రజా సంబంధాలు ఎంత బలంగా ఉంటాయో తెలుసుకోవచ్చు.

## మెరుగులు దిద్దిన ఘన కీర్తి..

వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తోట సంపత్ కుమార్ నియామకమైన తర్వాత ఎన్నో దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టారు. అసోసియేషన్ భవనం బొందివాగు ముంపు ప్రాంతంలో ఉండడంతో ఏటా వరదలొచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. పైగా భవనం ముందు నుంచి వేళ్లే రోడ్డు విస్తరణ, ఎత్తైన కొత్త కల్వర్ట్ నిర్మాణంతో భవనం పూర్తిగా కూరుకుపోయింది. దీంతో రోడ్డు కోసం వెయ్యి గజాల స్థలాన్ని కొనుగోలు చేసి భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయించారు. అలాగే అసోసియేషన్ బిల్డింగు మెరుగులు అద్ది, మరిన్ని వసతులతో ఆధునీకరించారు.

## దాతృత్వం..

ఎవరైనా అడిగితే తప్పకుండా సాయం చేసే గుణం తోట సంపత్ కుమార్‌ది. దేవాలయాలు, అనాథాశ్రమాలు, మనోవికాస కేంద్రాలకు బియ్యం, ఇతరత్రా నిత్యావసర సరుకులు అందిస్తూ తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తోట సంపత్ కుమార్ విరివిగా విరాళాలు అందజేశారు.

## రోగుల బంధువులకు బాసటగా..

వరంగల్ ఎంజీఎం దవాఖాన నిత్యం వేలాది మంది రోగులతో కిటకిటలాడుతుంటుంది. అలాంటి దవాఖానలో రోగుల వెంట ఉండే వారికి, పరామర్శకు వచ్చే బంధువులకు సమయానికి అన్నం లభించడం కష్టతరమైనదే. అలాంటి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తోట సంపత్ కుమార్‌దే. అంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని ఆరేళ్లుగా కొనసాగిస్తున్న గొప్పతనం వారికే చెల్లుతుంది.





## బాల్యం... కుటుంబం..

తోట సంపత్ కుమార్ 1961 మార్చి 26న తోట రామచంద్రం, తోట అనసూయ దంపతులకు జన్మించారు. ఒకటి నుంచి 7వ తరగతి వరకు కరీమాబాద్ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో, 8వ తరగతి నుంచి ఎస్సెస్సీ వరకు మహబూబియా పాఠశాలలో చదువుకున్నారు. ఆ తర్వాత ఓపెన్ యూనివర్సిటీలో బీఏ కోర్సు పూర్తి చేశారు. అతడికి భార్య అనురాధ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుమారులు సునీల్ కుమార్, సుమన్ కుమార్, కూతురు సునీత. అందరూ విదేశాల్లోనే స్థిరపడ్డారు.

## పదవులకే వన్నెలద్దుతూ..

వరంగల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్ కుమార్ లెక్కకు మిక్కిలి పదవులు నిర్వర్తించడమే కాకుండా ఏ పదవిలో ఉన్నా దానికి వన్నె తెచ్చేలా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. కూర్చున్న కుర్చీకి మరింత వన్నెలద్దేలా వ్యవహరించడమే తప్ప తలవంపులు తెచ్చేలా మసులుకున్న ఆనవాళ్లు ఆయన జీవితకాలమంతా వెతికిన కనిపించవు. చిరుప్రాయంలోనే వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్నో పదవులను అలంకరించారు.

తండ్రి తోట రామచంద్రం రైస్ మిల్‌తో కుటుంబాన్ని తీర్చిదిద్దగా, తోట సంపత్ కుమార్ 1980లో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టి తనదైన విజయయాత్రను కొనసాగిస్తున్నారు.

- చాంబర్‌లో రైస్ మిల్స్ సెక్షన్‌కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా చాలా సంవత్సరాలు సేవలందించారు.
- వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా 15 సంవత్సరాలు పనిచేశారు.
- రోటరీ వరంగల్ సెంట్రల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా 15 ఏళ్లు సేవ చేశారు.
- ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌లో ఎస్పీటీ మెంబర్‌గా తనదైన పనితీరుతో ఆకట్టుకున్నారు.
- దక్షిణ మధ్య (సౌత్ సెంట్రల్ ) రైల్వే డీఆర్ యూసీసీ మెంబర్‌గా, రైల్వే బోర్డులో కమిటీ మెంబర్‌గా పనిచేశారు.
- కొత్త ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ (ఎఫ్.ఏ.ఐ.ఆర్.ఎం.ఏ) కు వైస్ ప్రెసిడెంట్ గా సేవలందించారు.

# కాంగ్రెస్ వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు

## ఎస్టీ వర్గీకరణ చిచ్చుకు ఆపార్టీ కుట్ర
## తండాలకు వచ్చే నాయకులను తరిమికొట్టండి
## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాష్ట్రంలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్టీలలో కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ పేరుతో చిచ్చు పెడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. వారి కుట్రలను తిప్పికొట్టాలని, తండాలకు వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తొర్రూరు మండలంలో శనివారం మంత్రి తండా బాట నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిబండ తండా, భోజ్యా తండా, పెద్ద మంగ్యా తండా, భీక్యా తండా, కొమ్మనపల్లి తండా, సోమారపుకుంట తండాలలో మంత్రి పర్యటించారు. ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు సంప్రదాయ పద్ధతులు, బతుకమ్మలతో ఎదురేగి స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కుంకుమ తిలకం దిద్ది, ఎడ్ల బండిపై ఊరేగించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బతుకమ్మలను ఎత్తుకున్నారు. గిరిజనుల కోరిక మేరకు బైకు ర్యాలీలో పాల్గొన్నారు. ఎడ్ల బండి ఎక్కి తండాల్లో పర్యటించారు.
తమ పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇస్తోందన్నారు. వాటిని నమ్మరాదన్నారు. అక్కడ లేనిది ఇక్కడ ఎలా సాధ్యమంటూ ప్రశ్నించారు. మద్నూ గంటల కరెంటు కావాలా? మూడు పంటల కరెంటు కావాలా? తేల్చుకోండి అన్నారు. మన కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ కు, నాకు అండగా నిలవాలని కోరారు. కష్టాల్లో, సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారని ఆయన అన్నారు.
మా తండాల్లో.. మా రాజ్యం అన్న గిరిజనుల కోసం 3,146 తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చి వారి తండాల్లో, గూడాల్లో వారి పాలనను కొనసాగిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. గ్రామాలకు దీటుగా తండాలను తాను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక, ఒక్కో తండాకు కోటి రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్ కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని గిరిజనులకు మంత్రి సూచించారు. ఈ తండా బాట, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చట్టసభలలో బీసీ బిల్లు పెట్టాలి

## మహిళా బిల్లులో బీసీ సబ్ కోట చేర్చాలి
## బీఆర్ ఎస్ మద్దతుపై హర్షం ప్రకటించిన డాక్టర్ వకుళాభరణం

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని బీఆర్ ఎస్ నిర్ణయించి మద్దతు ప్రకటించడంపై రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. చట్టసభల్లో బీసీలకు దామాషా ప్రకారం ప్రజా ప్రతినిత్యం కల్పించాలనేది అ వర్గాల చిరకాల డిమాండ్ అని అది నెరవేర్చే దిశగా కేంద్రం చర్యలు చేపట్టాలని కోరారు. మహిళా బిల్లులో బీసీ సబ్ కోటా అంశం చేర్చి పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందేలా కేంద్రం నిర్మాణాత్మక కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బీసీ బిల్లు, మహిళా బిల్లుల్లో బీసీ సబ్ కోటాను చేర్చి చట్టసభలలో బీసీలకు వాటా కల్పించే దిశగా అడుగులు వేయాలని జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ప్రతినిధుల సమావేశం డిమాండ్ చేసింది. బీసీలు చిరకాలంగా ప్రజాస్వామ్యం యుతంగా కోరుతున్న ఈ డిమాండ్ల ను నెరవేర్చడంలో కేంద్రం వైఖరిపై నిరసన వ్యక్తం చేసింది. ఈ ప్రతినిధుల మహాసభ కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్ లో జరిగింది. బీసీ జాగృతి అధ్యక్షుడు కె.మురళీకృష్ణ మేదరి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాచమల్ల బాలకిషన్, రాష్ట్ర సంచారకుల, జాతీయ సంఘం అధ్యక్షుడు ఒంటెద్దుల నరేందర్, మేర సంఘం రాష్ట్ర నాయకులు సంజీవ, రాష్ట్ర ఎంబీసీ అధ్యక్షుడు బెక్కం వెంకట్ పెరక, మహిళా సంఘాల ప్రతినిధులు ఎం.భాగ్యలక్ష్మి, అనురాధ గౌడ్, దివ్య యాదవ్, సంగీత, ప్రతిభ, సరస్వతి, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు రూబిన్ గౌడ్ బాబాయ్ యాదవ్, చంద్రపాల్ దీకొండ నర్సింగరావు మేరు, ఎన్. శ్రీనివాస్ నాయీ, రఘుపతి ముదిరాజ్, నాంపల్లి శ్రీనివాస్ రజక, దుర్గేష్ నేత, ఎం.భాగయ్య నాయీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ..దేశంలో అధిక జనాభా కలిగిన బీసీలకు చట్టసభల్లో తగిన ప్రజా ప్రాతినిథ్యం కల్పించకపోవడం అప్రజాస్వామ్యకమే అవుతుందన్నారు. దుంద్ర కుమారస్వామి ప్రసంగిస్తూ..పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టక పోతే దేశ వ్యాప్తంగా బీసీలు ధర్మపోరాటం చేస్తారని హెచ్చరించారు. ఈ అంశంపై వచ్చేనెల మూడో తేదీన న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# మంత్రి ఇంటి ముట్టడికి యత్నం

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె
## ప్రభుత్వ నిర్బంధం ఆపాలంటూ డిమాండ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా ఎవరూ స్పందించక పోవడంతో శనివారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ రామ్ నగర్ లోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ముట్టడికి యత్నించారు. పబ్లిక్ గార్డెన్ నుంచి ర్యాలీగా బయలు దేరిన అంగన్వాడి ఉద్యోగులు అంబేద్కర్ సెంటర్ మీదుగా మంత్రి ఇల్లు ముట్టడికి వచ్చేందుకు ప్రయత్నించగా రోడ్డుపైనే భారీ కేడ్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, అంగన్వాడి ఉద్యోగులకు మధ్య తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే అంగన్వాడీ ఉద్యోగులను రేచ్చగొట్టే విధంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ చెల్లించాలని, పీఫ్, ఈఎస్ఐ మరియు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, ఆన్లైన్ పని విధానం రద్దు చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, రిటైర్ మెంట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని, సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకొని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని రమేష్ హితవు పలికారు. సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 20వ తేదీన కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు బొల్లారపు సంపత్, కె.జమున, నాంపల్లి శోభారాణి, రమాదేవి, గుడిశాల శోభారాణి, పూజారి రమాదేవి, సమ్మక్క, బి.హైమావతి, జె.స్వరూపారాణి, ఎస్.కిరీట, శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మేరీ మాటి మేరా దేష్ విజయవంతం



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** ఢిల్లీలో నిర్మించబోయే భారత మాత విగ్రహానికి మీ ఇంటి నుంచి కూడా మట్టిని, నీళ్లను పంపండి అంటూ పిలుపునిచ్చారు. నెహ్రూ యువకేంద్ర సంఘటన్ నర్సంపేట అధ్వర్యంలో 'మేరీ మాటి మేరా దేష్'కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలశంతో ఇంటింటికీ తిరిగి మట్టిని, నీటిని సేకరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ నర్సంపేట యూత్ వాలెంటీర్ ఏశబోయిన పురుషోత్తం యాదవ్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం జాతీయ సమగ్రత ఐక్యతను చాటేందుకు ఈ కార్యక్రమం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శ్రీకాంత్, గణేష్ సునీల్, మొగిలి, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిలో నిండు ప్రాణం బలి

## బంధువుల ఆందోళన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉప సర్పంచ్ అప్పని కరుణాకర్ ములుగు రోడ్డులోని అజరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంపై బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఎదుట పెద్ద ఎత్తున బంధులులు గుమిగూడి డాక్టర్ నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపించారు. గుండె నొప్పితో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం హాస్పిటల్ లో చేరిన కరుణాకర్ కు రూ.20 వేల ఇంజక్షన్ అని చెప్పి మెడ దగ్గర ఇచ్చినాకే మృతి చెందాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కరుణాకర్ మృతి విషయం కుటుంబ సభ్యులకు తెలపకుండానే మృతదేహాన్ని అంబులెన్స్ లో ఎక్కించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ల నిర్లక్షంతోనే కరుణాకర్ మృతి చెందాడని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట బంధువుల నిరసన తెలిపారు. అయితే వార్త కవరేజీకి వెళ్లిన పాత్రికేయులను హనుమకొండ సీఐ కరుణాకర్ లోపలికి అనుమతించక పోవడంతోపాటు వీడియో తీస్తున్న మీడియా ప్రతినిధుల బయటకు నెట్టి వేయడంపై జర్నలిస్టులు అసహనం వ్యక్తం చేశారు.

# ఎంపీపీ, సర్పంచులపై గ్రామస్తుల దాడి

## టేకుమట్లలో ఘటన



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పరిషత్ అధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి, సర్పంచ్ సర్వోత్తమ్ రెడ్డి, కారోబార్లపై శుక్రవారం గ్రామస్తులు దాడి చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..మొగుళ్లపల్లి మండలం పర్ల పెల్లికి చెందిన అబ్బు రాజేందర్ రెడ్డి టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా గత కొద్ది రోజుల నుంచి అధికారుల ఒత్తిళ్లు, నాయకుల నిర్లక్ష్యంతో రాజేందర్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో అబ్బు రాజేందర్ రెడ్డి శు క్రవారం మృతి చెందారు. కాగా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లిలో శుక్రవారం రాత్రి రాజేందర్ రెడ్డి అంత్యక్రియలలో పాల్గొనేందుకు వచ్చిన టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, సర్పంచి సర్వోత్తమ్ రెడ్డి, కారోబార్లపై గ్రామస్తులు దాడి చేశారు. మీ వల్లే రాజేందర్ రెడ్డి చనిపోయాడని, వారిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తీవ్ర గాయాల పాలైన బాధితులను చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాగా అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హనుమకొండ పట్టణానికి తరలించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com